జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 2, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## ఫిబ్రవరి 28 వరకు జిల్లాలో
# 30 పోలీస్ యాక్ట్ అమలు




వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి01(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 1 నుంచి 28వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ప్రజా జీవనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా

11లో..

# నిద్ర మత్తులో... మున్సిపల్ అధికారులు



## -111 జీవోలో అక్రమ కట్టడాలు అడ్డుకునేది ఎవరు?
## - జేబీఐటి కళాశాల ఎదురుగా యథేచ్ఛ నిర్మాణాలు

మొయినాబాద్ : ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి) మున్సిపాలిటీ పరిధిలోని జేబీఐటి ఇంజినీరి ంగ్ కళాశాల ఎదురుగా 111 జీవో పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలు అధికారుల నిద్ర మత్తును బహిర్గతం చేస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయాల్సిన మున్సిపల్ అధికారులు కళ్లుమూసుకుని వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్రంగా వినిపిస్తున్నాయి. చెరువులు, కుంటలు, వాగులు, వాటి క్యాచ్‌మెంట్ ఏరియాల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని 111 జీవో స్పష్టంగా చెబుతున్నా, వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది.జేబీఐటి కళాశాల ఎదురుగా 111 జీవో పరిధిలో భారీగా భవనాలు, షెడ్లు, కమర్షియల్ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నిర్మాణాలు జరుగుతున్న సమయంలో అధికారులు పరిశీలనలు చేయకపోవడం, అనుమతులు లేవన్న విషయాన్ని పట్టించుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కొన్నిచోట్ల ఫిర్యాదులు అందినా చర్యలు లేకపోవడం వల్ల అక్రమార్కులు మరింత ధైర్యం పొందుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రజలు పదేపదే వినతిపత్రాలు ఇచ్చినా, "చూస్తాం... చూస్తాం" అనే సమాధానాలే తప్ప క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

వివరాలు 6లో..

### కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నిస్తే సిట్ నోటీసులా?
## ఇదెక్కడి ప్రభుత్వం

- మచ్చలేని నాయకుడు, తెలంగాణ రాష్ట్రప్రదాత కేసీఆర్‌కు సిట్ నోటీసులపై తీవ్రంగా ఖండించిన
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



## విధి నిర్వహణలో వీరమరణం: కానిస్టేబుల్ సౌమ్య ధైర్యానికి సీపీ సజ్జనార్ సెల్యూట్




శేరిలింగంపల్లి,జనవరి 01 (ప్రజాజ్యోతి): గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో దుండగులు ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య ను కారుతో ఢీకొట్టి పారిపోయారు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సౌమ్య శనివారం రాత్రి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. జనవరి 23న ఈ ఘటన చోటు చేసుకోగా..

### మాజీ సీఎం కేసీఆర్‌కు సీట్ నోటీసులపై
# భగ్గుమన్న బిఆర్ఎస్

- నల్ల బ్యాడ్జీలతో అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీతో హోరెత్తిన నిరసనలు
- కేసీఆర్‌కు మద్దతుగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు
- తెలంగాణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన జననేత కేసీఆర్
- తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



వివరాలు3లో..

# కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తే పదవులు తమ దగ్గరికే వస్తాయి

**-బిఆర్ఎస్ నాయకుడు మోటేపల్లి రంగమ్మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**- పార్టీ కండువాను కప్పి సాధారణంగా ఆహ్వానించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన, చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకుడు మోటేపల్లి రంగమ్మోహన ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో సుమారు 200 మంది కార్యకర్తలు బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తే పదవులు వాటి అంతటవే వస్తాయి అన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుంటే కాంగ్రెస్ లోకి జరుగుతున్న ఈ వలసలు శుభ పరిణామం అన్నారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. అంతకుముందు రంగమోహన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ప్రభుత్వ కళాశాల నుంచి కెపిహెచ్బి బస్టాండ్ వరకు పార్టీ కార్యకర్తలతో పెద్ద ఎత్తున ద్విచక్ర ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, రేవంత్ రెడ్డి జిందాబాద్, బండి రమేష్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు--3లో మంచినీటి పైపు లైన్ పనులకు ప్రారంభం

**-రూ.4.90 లక్షల కంటోన్మెంట్ బోర్డు నిధులతో అభివృద్ధి పనులు**



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వార్డు నెంబర్--3, బాలజ్యోతి పాఠశాల ప్రక్క వీధి, అన్న నగర్‌లో కంటోన్మెంట్ బోర్డు నిధులు రూ. 4,90,000/- వ్యయంతో చేపట్టనున్న మంచినీటి సరఫరా పైపు లైన్ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భానుక నర్మదా మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో వార్డులో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. అలాగే త్వరలో ఎంపీ సహకారంతో ఈ ప్రాంతంలో ఒక బోర్వెల్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షులు అరుణ్ కుమార్, మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు బి. ఎన్. శ్రీనివాస్, కంటోన్మెంట్ మహిళా మోర్చా కన్వీనర్ వినోద, వార్డు మహిళా మోర్చా అధ్యక్షురాలు అనురాధతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే బస్తీ వాసులు మధు, హరికృష్ణ, నరేష్, రేఖ, వనిత తదితరులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆన్లైన్లోనే యూరియా బుకింగ్ కొనుగోళ్ళు

- **మండల వ్యవసాయ అధికారి రవినాథ్**
- **యూరియా ఎరువుల పంపిణీలో మరింత పారదర్శకత**
- **రైతులు క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు**
- **బుక్ చేసిన 24 గంటల్లోనే యూరియా కొనుగోలు**



**యాచారం, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):** నేటి నుంచి యూరియా కొనుగోళ్లు ఆన్‌లైన్ విధానంలో జరగనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవినాథ్ చెప్పారు. ఎరువుల దుకాణాల వద్ద రైతులు ఇక క్యూల్లో నిలబడాల్సిన అవసరం లేకుండా, తమ ఇంటి వద్ద నుంచే స్మార్ట్‌ఫోన్ ద్వారా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్లో యూరియాను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. మండలంలోని అన్ని అధీకృత రిటైలర్లు, ఆగ్రోస్, హెచ్ ఏ సి ఏ, పిఎసిఎస్, వద్ద ఉన్న యూరియా స్టాక్‌ను రైతులు యాప్ ద్వారా రియల్‌టైమ్‌లో పరిశీలించి బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యూరియా సరఫరాను పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించడమే ఈ విధానం ప్రధాన లక్ష్యమని చెప్పారు. యూరియా బుకింగ్ కేవలం 24 గంటలపాటు మాత్రమే యాక్టివ్‌గా ఉంటుందన్నారు. నిర్దేశించిన వ్యవధిలో కొనుగోలు చేయకపోతే స్టాక్ ఆటోమేటిక్‌గా సిస్టమ్‌లోకి విడుదల అవుతుందన్నారు. రైతులకు ఏదైనా సహాయ సూచనల కొరకు గ్రామస్థాయిలో జిపివోలు, పంచాయతీ సెక్రటరీలు, ఏఈఓలను వాలంటీర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు. రైతులు ఆన్‌లైన్ విధానాన్ని సద్వినియోగం చేసుకుని సమయాన్ని ఆదా చేసుకోవాలని తద్వారా ప్రభుత్వ సూచనలను పాటించాలని కోరారు.

# పార్కులు ప్లేగ్రౌండ్స్ కమ్యూనిటీ హాల్ స్థలాలకు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి)** కాలనీలు కేవలం ఇళ్ల సముదాయాలు మాత్రమే కాదని అవి, మన పిల్లల భవిష్యత్తుకు బాటలు, మన పెద్దల విశ్రాంతికి వేదికలు మన సమాజా ఐక్యతకు గుర్తులు అని జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి, లోని జిఎస్ఐ, మనసురాబాద్, లెక్చ రర్స్ కాలనీ డివిజన్ల పరిధిలోని కాలనీలో పార్కులు ప్లేగ్రౌండ్స్ కమ్యూ నిటీ హాల్స్ స్థలాలు నిర్లక్ష్యంతో నిరుపయోగంగా ఉంటే అవి మారాల్సిన సమయం వచ్చిందన్నారు. అందుకు జక్కిరి చారిటబుల్ ట్రస్ట్ చేయూతనందిస్తుందన్నారు. ఎక్కడైనా ఇలాంటి సమస్యలు తిష్ట వేసి ఉంటే జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ కు సమాచారం అందిస్తే తమ ట్రస్టు ద్వారా సొంత నిధులను వెచ్చించి స్వచ్ఛత సౌందర్యం వినియోగ యోగ్యత లక్ష్యంగా ఆ స్థలాలను శుభ్రం చేయించి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చొరవ చెబుతామన్నారు. జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాడు-నేడు సామాజిక అభివృద్ధి కార్యక్రమానికి సహకరించాలన్నారు. సమాచారం అందించడం మీ వంతు సమస్యను పరిష్కరించడం తమ వంతు అన్నారు. మరింత సమాచారం కోసం 8297585960 లేదా9577799799 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

# నిరసన కార్యక్రమం చేపట్టిన కట్ట వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి, జనవరి 01 (ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అసభ్య పదజాలంతో దూషించిన అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండిస్తూ,చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలుపుతూ ఆదివారం నాడు చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా.వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మియాపూర్ ఆల్విన్ చౌరస్తాలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల తో కలసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కట్టా. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని రాష్ట్రానికి తీసుకొస్తున్న లక్షల కోట్ల విదేశీ కంపెనీల పెట్టుబడులు ఉద్యోగ అవకాశాలను చూసి ప్రజలు అభినందిస్తున్నారని అలాంటి సందర్భంలో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైసిపి పార్టీకి చెందిన అంబటి రాంబాబు లాంటి వ్యక్తులు ఇలాంటి నీచమైన మాటలు మాట్లాడటం సిగ్గుచేటని, అంబటి రాంబాబు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వెనువెంటనే బహిష్కరించాలని,అంబటి రాంబాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుంది అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్ట వెంకటేష్ గౌడ్ తో పాటు పోలిన సుబ్బారావు చౌదరి దాసరి అమర్చంద్, విజయలక్ష్మి, కోటేశ్వరరావు,గౌతమ్, శ్రవణ్ కుమార్,సరస్వతి, సునీత, సామా మధుమోహన్,రాం బాబు భీమ్ రాజ్, చిరంజీవి కోటేశ్వరరావు, సాంబశివరావు,భాషా,నాని, శ్రీనివాస్ రెడ్డి,నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ చెకప్ శిబిరం నిర్వహణ

**నోవా కేర్ హాస్పిటల్ సహకారంతో 250 మందికి వైద్య పరీక్షలు**



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలో



నోవా కేర్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా హెల్త్ చెకప్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమం గంగపుత్ర సంఘం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించగా, సంఘం అధ్యక్షులు సంధిరి శంకర్ పాల్గొన్నారు. దుబాయ్ గేట్ సమీపంలోని అస్మత్ పేట్ మెయిన్ రోడ్, ఓల్డ్ బోయిన్ పల్లి ప్రాంతానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నోవా కేర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రాజు గడ్డం, డాక్టర్ ప్రవీణ్ పెద్ది, అడ్మిన్ డాక్టర్ వి. కృష్ణ, మేనేజర్ సందీప్ కుమార్‌తో పాటు డాక్టర్లు వి. కృష్ణ, సిహెచ్. హాసిని, మహేశ్వర్ రెడ్డి, నర్సింగ్ స్టాఫ్ వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో మొత్తం 250 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాములు, లలిత గౌడ్, బుర్ర యాదగిరి, పి .శ్రీనివాస్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత మెగా హెల్త్ చెకప్ శిబిరాన్ని మల్లేష్ యాదవ్ (రాజు) ఆధ్వర్యంలో నిర్వహించారు.

# నూతన శివాలయంలో శివయ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

**- శివయ్య విగ్రహానికి పూలమాల వేసి దర్శనం చేసుకుంటున్న భక్తులు**



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 01. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని అస్మత్‌పేట్ చత్రి గడ్డలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శివయ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన శివయ్య విగ్రహ ఆగమ పూజల్లో ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయులు ముద్దం మహేష్ యాదవ్, ముద్దం మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు. వారు శివయ్య విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివుని ఆశీస్సులు పొందారు. నూతన ఆలయంలో శివయ్య విగ్రహ ప్రతిష్ఠతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

# తిరుమల హౌసింగ్ కాలనీ అధ్యక్షుడిగా పర్వతం

**- ఎన్నికల కమిటీ సమక్షంలో పర్వతం శ్రీనివాసా చారి ఏకగ్రీవ ఎన్నిక**





**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్ నగర్ డివిజన్ తిరుమల హౌసింగ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా పర్వతం శ్రీనివాసా చారి ఎన్నికయ్యారు. ఎన్నికల కమిటీ సభ్యులు జే.జే.రెడ్డి, వి శ్రీనివాస్ నాయక్, కోలా. శ్రీనివాస్, వి.చిరంజీవి సమక్షంలో పర్వతం శ్రీనివాసా చారిని తిరుమల హౌసింగ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా మాధగోని రమేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా కె.వీరస్వామి, ఎం.దేవోజి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి.వీరభద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకటేష్ గౌడ్, యాదగిరి, కోశాధికారిగా పుల్లారావు, ఆర్గనైజ్ సెక్రటరీగా రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శులుగా బి.శ్రీనివాస్, బి.లింగం ,బి.నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి మాట్లాడుతూ తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ఎన్నికల కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని, తనకు అప్పగించిన పదవిని బాధ్యతగా భావించి నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానన్నారు. తిరుమల హౌసింగ్ కాలనీలో నెలకొని ఉన్న పార్కు, రోడ్లు, డ్రైనేజ్ వంటి పలు సమస్యలను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌కు సీట్ నోటీసులపై భగ్గుమన్న తలకొండపల్లి బిఆర్ఎస్

**- నల్ల బ్యాడ్జీలతో అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీతో హోరెత్తిన నిరసనలు**

**- కేసీఆర్‌కు మద్దతుగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు**

**- తెలంగాణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన జననేత కేసీఆర్**

**- తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్**



**తలకొండపల్లి ఫిబ్రవరి01 (ప్రజాజ్యోతి):** తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేసి విచారణకు హాజరుకావాలని పేర్కొనడాన్ని నిరసిస్తూ తలకొండపల్లి మండలంలో తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు ఆదివారం నల్ల బ్యాడ్జీలు ధరించి బైక్ ర్యాలీలతో మండలంలోని అన్ని గ్రామాలలో నిరసనలు వ్యక్తం చేశారు. తలకొండపల్లి ఎక్స్ రోడ్డు నుండి తలకొండపల్లి హెడ్ క్వార్టర్స్ మరియు వివిధ గ్రామాలలో నల్లజెండాలు పట్టుకుని కార్యకర్తలు బైకు ర్యాలీగా సాగారు. ప్రభుత్వ వైఖరి నశించాలని మాజీ సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ మాట్లాడుతూ.....తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం ఆయనను అవమానించడమేనని విమర్శించారు. ప్రభుత్వం ఇలాంటి రాజకీయ వేధింపులకు పాల్పడకుండా రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు ఈ చర్యలను గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ శ్రేణులు పోరాటం కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు సీట్ నోటీసులు ఇవ్వడం అప్రజాస్వామికమని వారు అన్నారు. తెలంగాణలో కేసీఆర్ రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. చావు వరకు పోయి అమర నీరహార దీక్షలు చేసిన నిరాడంబరుడు కేసీఆర్ అని వారు కొనియాడారు. అక్రమ కేసులకు అఘాయిత్యాలకు ఎవరు భయపడేది లేదని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణకు దేవుడు లాంటి వ్యక్తిపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్, ఉపసర్పంచ్ నూకం కోటేశ్వర్, మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, సర్పంచులు వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, దాసరి మల్లేష్, సొల్లు రంగమ్మ, కానుగుల అనితా మల్లేష్, కొర్ర శిరిష కృష్ణ నాయక్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మణ్ నాయక్, వార్డు సభ్యులు కుమార్, వెంకటేష్, లక్ష్మీకాంత్ గౌడ్, నాయకులు పెరుమాళ్ల అంజయ్య, ఓరుగంటి వెంకట్ రెడ్డి, డాక్టర్ రవి నాయక్, మల్లేష్, కటికెల పాండు యాదవ్, తుమ్మ రమేష్, రవి, విట్టల్, దారమోని గణేష్, పెరుమాళ్ల రాములు, జంగయ్య, అంజనేయులు ,రామచంద్రయ్య, గోపాల్, రమేష్, సుధాకర్, ప్రశాంత్ ఆయా గ్రామాల బిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, యువకులు తదితరులున్నారు.



# తెలంగాణ ఇన్‌లైన్ హాకీ కేడెట్స్ బాలికలకు జాతీయ స్థాయిలో కాంస్య పతకం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి)** తెలంగాణ ఇన్‌లైన్ హాకీ కేడెట్స్ బాలికల జట్టు 63వ నేషనల్ ఇన్‌లైన్ హాకీ చాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభను కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. దేశవ్యాప్తంగా బలమైన జట్ల మధ్య తీవ్ర పోటీని ఎదుర్కొని ఈ ఘనతను సాధించడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఆటగాళ్లకు సమర్థవంతమైన మార్గనిర్దేశం చేస్తూ నిరంతర ప్రోత్సాహం అందించిన రంగారెడ్డి జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టంగుటూరి నాగరాజు, కోచ్‌లు శ్రీనివాస్, సత్యం, అసిస్టెంట్ కోచ్‌లు జానకి, సాయిలను క్రీడాకారుల తల్లిదండ్రులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో తమ పిల్లలు కాంస్య పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన రంగారెడ్డి జిల్లా క్రీడా సంఘ సభ్యులు, కోచ్‌లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం టీమ్ సభ్యులు తమ విజయంలో భాగస్వాములైన కోచ్‌లు, క్లబ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్‌లు మాట్లాడుతూ, ఆటగాళ్ల కృషి ప్రశంసనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శనతో గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టంగుటూరి నాగరాజు జాతీయస్థాయిలో కాంస్య పతకం సాధించిన క్రీడాకారులకు, మరియు క్రీడాకారుల విజయాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన కోచ్‌లకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ తరఫున టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించిన ఆటగాళ్లు ప్రతీక, జ్వన్న, రిత్విక, హర్షిణి, తన్వి, ఠాకూర్, అనిక్షరెడ్డి తమ ప్రతిభతో జట్టును విజయపథంలో నడపడంలో కీలకపాత్ర పోషించారు. అలాగే ప్రతి దశలో ఆటగాళ్లకు అండగా నిలిచిన తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి ప్రధాన బలంగా నిలిచిందని జట్టు నిర్వాహకులు తెలిపారు.

# గ్యార్మీ ఉత్సవాలకు హాజరైన పరమేశ్వర్‌రెడ్డి..

**కాప్రా, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గం చిలకనగర్ డివిజన్ పరిధిలోని బీరప్ప గడ్డలో ఇష్రాత్ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఘనంగా గ్యార్మీ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ఉత్సవాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని, ప్రజల మధ్య సౌహార్ద వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకిటి ఆగం రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, అఫ్జల్, అన్వర్, ఆసిఫ్, మోసిన్, ఫహీమ్, జగదీష్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్లోక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**- విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి**

**- ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి శ్లోక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు మనసురా బాద్ పరిధిలో ఎంవీ రెడ్డి గార్డెన్ లో ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ప్రతి ఒక్కరికి దేశభక్తి ఉండాలని అన్నారు తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారన్నారు. విద్య అనేది ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం చదువుకున్న వారే సమాజంలో ఎంతగానో గౌరవ ప్రదంగా నిలుస్తారు చదువు లేని వారిని సమాజం గౌరవించదు. చదువులో పోటీ ఉండాలి కానీ ర్యాంకులు రాలేదని ఆవేదన చెందకూడదు అని అన్నారు తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు. చదవుతో ఆట పాటలు కూడా చాలా అవసరం అన్నారు. విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని, అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి ఎండి సంగమేశ్వర గుప్తా ఎండి శైలజ బిట్ల వీణ సంగమేశ్వర గుప్తా ప్రిన్సిపల్ సరోజ ప్రిన్సిపాల్ మాధవి ఇన్చార్జ్ ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి ఆన్‌లైన్‌లోనే యూరియా బుకింగ్ కొనుగోళ్లు

**- ఫెర్టిలైజర్ యాప్ గూగుల్ ప్లేస్టోర్లో అందుబాటులో యూరియా**

**- బుక్ చేసిన 24 గంటల్లో యూరియా కొనుగోలు**

**- యూరియా ఎరువుల పంపిణీలో మరింత పారదర్శకత**

**- ఇక నుండి రైతులు క్యూలైన్ లో నిలబడాల్సిన అవసరం లేదు**

**- మండల వ్యవసాయ అధికారిని రేణుకా చక్రవర్తిని**



**తలకొండపల్లి ఫిబ్రవరి01 (ప్రజాజ్యోతి)** నేటి నుండి యూరియా ఫెర్టిలైజర్‌ను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో బుక్ చేసుకునే విధానాన్ని రంగారెడ్డి జిల్లాలో అమలు చేయనున్నట్లు తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుకా చక్రవర్తిని ఆదివారం తెలిపారు. రైతులు ఇకపై ఎరువుల దుకాణాల వద్ద క్యూల్లో నిలబడాల్సిన అవసరం లేకుండా, తమ ఇంటి వద్ద నుంచే స్మార్ట్‌ఫోన్ ద్వారా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్లో యూరియాను బుక్ చేసుకోవచ్చని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... తలకొండపల్లి మండలంలోని అన్ని అధీకృత రిటైలర్లు మరియు పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు) ఏఆర్ఎస్కెఎస్, హెచ్ఏసీఏ సర్వీసు కేంద్రాల వద్ద ఉన్న యూరియా స్టాక్‌ను రైతులు యాప్ ద్వారా రియల్‌టైమ్‌లో పరిశీలించవచ్చని తెలిపారు. యూరియా సరఫరాను పారదర్శకంగా, సమర్ధవంతంగా



నిర్వహించడమే ఈ విధానం ప్రధాన లక్ష్యమని వివరించారు. యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగిందని కొనియాడారు. రైతులు ముందుగా గూగుల్ ప్లేస్టోర్ లో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని రైతులు లేదా పౌరులు తమ మొబైల్ నంబర్‌ను ఉపయోగించి యూరియా బుకింగ్ యాప్‌లో సులభంగా లాగిన్ కావచ్చున్నారు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాక్‌ను ఎవరైనా తనిఖీ చేయవచ్చని తెలిపింది. యూరియా బుకింగ్‌కు పట్టా భూ యజమానులు, ఆర్ఓఆర్ పట్టాదారులు, నాన్ పట్టా ఎన్‌డీఎస్ రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు. గుర్తింపు నిర్ధారణ కోసం పట్టా పాస్‌బుక్ తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ పంపబడుతుంది. రిటైలర్లు నివేదించిన రియల్‌టైమ్ స్టాక్ ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ పూర్తయిన అనంతరం రైతుకు ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడీ జనరేట్ అవుతుంది. సాగు ట్యాబ్‌లో నమోదు చేసిన భూమి విస్తీర్ణం ఆధారంగానే యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది, పంపిణిని సమర్ధవంతంగా నిర్వహించేందుకు బుకింగ్‌లు నిర్దిష్ట విరామాల్లో బహుళ విడతలుగా విభజించబడతాయ న్నారు. మండలంలోని ఏదైనా అధీకృత రిటైలర్ లేదా పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు) ఏఆర్ఎస్కెఎస్, హెచ్ఏసీఏ సర్వీసు కేంద్రాల నుండి బుక్ చేసుకున్న యూరియాను రైతులు కొనుగోలు చేయవచ్చు. కేటాయించిన యూరియా మొత్తం పరిమాణాన్ని ఒకటి కంటే ఎక్కువ రిటైలర్ల నుండి కూడా పొందవచ్చని పేర్కొన్నారు. ఒకసారి సాగు విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చేందుకు వీలు ఉండదని, యూరియా బుకింగ్ కేవలం 24 గంటలపాటు మాత్రమే యాక్టివ్‌గా ఉంటుందన్నారు. ఆవ్యవధిలో కొనుగోలు చేయకపోతే, స్టాక్ ఆటోమేటిక్‌గా సిస్టమ్‌లోకి విడుదల అవుతుందన్నారు. రైతులకు ఏదైనా సహాయ సూచనల కొరకు గ్రామస్థాయిలో జిపివోలు, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ విస్తరణ అధికారులను వాలంటీర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు. రైతులు ఈ ఆన్‌లైన్ విధానాన్ని సద్వినియోగం చేసుకుని సమయాన్ని ఆదా చేసుకోవాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని మండల వ్యవసాయ అధికారిని రేణుకా చక్రవర్తిని కోరారు.

## మున్సిపాలిటీల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**- పెద్దోళ్ల దయాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించండి**

**- బిజెపి సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి**



**చేవెళ్ల ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని పదవ వార్డు బిజెపి అభ్యర్థి పెద్దోళ్ల దయాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి అన్నారు. ఆదివారం పదవ వార్డులో బీజేపీ అభ్యర్థి పెద్దోళ్ల దయాకర్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. మున్సిపాలిటీల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని తెలిపారు. యువత, మహిళలు బీజేపీకి మద్దతు ఇవ్వాల ని కోరారు. దయాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. దయాకర్ మాట్లాడుతూ.. పదవ వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రోడ్లు అండర్ డ్రైనేజ్ వీధి దీపాల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. పరమన్న చారిటబుల్ ట్రస్ట్ పేరుతో గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. రాజకీయాలు చేయడానికి పోటీ చేయడం లేదని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మీ అమూల్యమైన ఓటును కమలం గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో పార్టీ నాయకులు, వైభవ్ రెడ్డి, సాయి, మోహన్, అంజన్ కుమార్, యాదయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ్రైవ్ 340 మందిపై కేసులు



**శేరిలింగంపల్లి,జనవరి 01 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 340 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 275 ద్విచక్ర వాహనదారులు, 14 ఆటోలు, 48 కార్లు, 03 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.

బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే --- 273 మంది 35 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 46 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 21 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (26.01.2026--31.01.2026)లో మొత్తం 257 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 05 మందికి జరిమానా, జైలు శిక్ష, 12 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 240 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**- రాజకీయ కక్షతోటే సీట్ విచారణ**

**- ప్రజల గుండెల్లో కేసీఆర్ నిలిచి ఉంటారు**

**- జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాజకీయ కక్షలతో, అక్రమ కేసులో అక్రమ నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వికృత చేష్టలకు నిరసనగా, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మన్సూరాబాద్ డివిజన్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి అధ్యక్షతన డివిజన్ పరిధిలోని హయాత్ నగర్ ప్రాంతంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఎదురుగా మెయిన్ రోడ్డుపై, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించి, దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ చెన్నగోని శ్రీధర్ గౌడ్, చంద్రా రెడ్డి, పరమేశ్ గౌడ్, వెంకట్ రెడ్డి, భాస్కర్ సాగర్, అనిల్ కుమార్, నాగార్జున, చెంగల్ చంద్రమోహన్, పారంద నర్సింగ్, నర్సింహా గౌడ్, మార్కండేయ, జీవన్, వరుణ్ గౌడ్, మనోజ్, వేణు యాదవ్, హరీష్ యాదవ్, సుభాష్, నిఖిల్, రవి, సతీష్, అఖిల్ యాదవ్, సాయి గౌడ్, నితిన్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



## ముచ్చింతల్ మెగా డ్యాన్స్ ఈవెంట్ లో సత్తా చాటిన స్మరణ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు





**కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్ లోని సమతామూర్తి ప్రాంగణంలో 1008 మంది నృత్యకారులతో శివశక్తి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్లాసికల్ డ్యాన్స్ ఈవెంట్ లో స్మరణ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటారు. ఇళయరాజా రూపొందించిన మెర్క్యురీ ఫౌండేషన్ దివ్య పాశురాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి 1008 మంది క్లాసికల్ డ్యాన్సర్లు ఏక కాలంలో ప్రదర్శన చేశారు. ఇందులో భాగంగా స్మరణ డ్యాన్స్ అకాడమీ నుండి అరవై మంది నృత్య కళాకారులు మెగా ఈవెంట్ లో అత్యుత్తమంగా తమ ప్రతిభను ప్రదర్శించడంతో ఆహూతుల అభినందనలను చూరగొన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ చిన జీయర్ స్వామి ప్రత్యేకమైన ఆశీస్సులు అందజేసి స్మరణ డ్యాన్స్ అకాడమీ నృత్య గురువు ప్రియాంక కృష్ణ చైతన్య ను ప్రత్యేకంగా అభినందించి పార్టిసిపెంట్ సర్టిఫికేట్, మొమెంటో లను అందజేశారు .

## ఘనంగా వెంకటపతి రాజు జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మిత్రుడు వి. వెంకటపతి రాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మ దిన వేడుకలు సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి వెంకటపతి రాజుకు కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ నిండా నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో, ఆరోగ్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగ్గ ఉండాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జి నర్సింగ్ రావు, సూర్యనారాయణ, జి ప్రసాద్, లక్ష్మణ్, గణేషు, సుధాకర్ రెడ్డి, రమేష్, అఖిల్, సురేష్, మురళి తదితరులు పాల్గొని వెంకట్ రాజు కి శుభాకాంక్షలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ నార్త్ సేవలు అభినందనీయం

### - డిస్టిక్ గవర్నర్ సేల్వ సాయి రామ్ రాజ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :** లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ నార్త్ 320 బి కి ఆదర్శవంతమైన క్లబ్ అని డిస్ట్రిక్ట్ గవర్నర్ సెల్వ సాయి రామ్ రాజ్ అభినందించారు. సికింద్రాబాద్ నార్త్ చాటర్ నైట్ కార్యక్రమం జీడిమెట్లలోని ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిస్టిక్ గవర్నర్ లయన్స్ క్లబ్ సేవలను కొనియాడారు. ఐదు సంవత్సరాలుగా ఉదయం అల్పాహారం అందిస్తూ అన్ని లయన్స్ క్లబ్బులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. సికింద్రాబాద్ నార్త్ క్లబ్ ప్రపంచంలోనే ఎనిమిదవ అత్యంత పెద్ద క్లబ్ గ గుర్తింపు పొందిందన్నారు. కార్యక్రమంలో మల్టీ జోనల్ కౌన్సిల్ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, మాజీ గవర్నర్ లు విద్యాసాగర్, విజయ్ కుమార్ శెట్టి, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బిర్రు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి జనార్దన్ దయాకర్, నాయకులు శైలజ నాయర్, చల్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ మున్సిపాల్ కేంద్రంలో బి ఆర్ స్ అభ్యర్థుల ఎన్నికల సమావేశం

### - పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**కొడంగల్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,ఇంచార్జ్ గట్టు రామచంద్రరావు మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని నామినేషన్ వేసిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి కావాల్సిన సూచనలు, సలహాలు అందించారు ప్రజల్లో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు తెలియజేసి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలు పొందేటట్లు ఓటర్లను జాగృతం చేయాలని అలాగే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తుంగలో తొక్కారని ఓటర్లకు వివరించి చెప్పి ఓటు అడగాలని కోరారు. సమావేశంలో కొడంగల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీములు, పలువురు పార్టీ సీనియర్ నాయకులు , మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



# కమ్యూనిటీ హాలును ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

### - చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జనవరి 01 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలోని వేమన రెడ్డి కాలనీ లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 60,00,000/- అరవై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వేమన రెడ్డి కాలనీ లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కాలనీ కుటుంబ సభ్యుల సహకారంతో రూ. 60,00,000 లక్షల రూపాయలతో అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో కమ్యూనిటీ హాల్ ను నిర్మించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వేమన రెడ్డి కాలనీ వారు ఇతర కాలనీ లకు ఆదర్శంగా నిలిచారు అని, భవనంను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ఆదివారం అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయం అని ,కమ్యూనిటీ హాల్ ను కాలనీ సంక్షేమం ,అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ లో సమావేశాలు,సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ ని అన్ని రంగాలలో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దడం జరిగినది అని, అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగినది అని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, వేమన రెడ్డి కాలనీ ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచింది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు . చందానగర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేస్తారు. వేమన రెడ్డి కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది అని,కాలనీ లో పూర్తి స్థాయిలో పనులు జరిగాయి అని, ఏ చిన్న సమస్య ఆయిన కార్పొరేటర్ దృష్టికి గాని, తన దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని,మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటామని పీఏసీ చైర్మన్ గాంధీతెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి,చాంద్ పాషా,వేమన రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, సభ్యులు మోహన్ రెడ్డి,రాజగోపాల్ రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ల బొజ్జలు నింపేందుకే విబి రామ్ జీ చట్టం




### - తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య
### - ఎంజిఎన్ఆర్ఇజిఎస్ - 2005 చట్టాన్ని కొనసాగించాలి
### - వీబీ రామ్ జీ చట్టం రద్దు చేయాలని కూలీల నిరసన
### - ఈ నెల 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**యాచారం, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):** కేంద్ర బిజెపి ప్రభుత్వం మాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో (వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్) నూతన చట్టాన్ని తీసుకొచ్చిందని ఈ చట్టం అమలు చేయడం కార్పొరేట్ శక్తుల బొజ్జలు నింపేందుకే అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. విబి రాంజీ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సింగారంలో వ్యకాసం ఆధ్వర్యంలో కూలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడారు. ఎర్రజండా పోరాటం తో 2005 వచ్చిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టంలో ఆడ, మగ తేడా లేకుండా సమాన పనికి సమాన కూలి, వృద్దులు, వికలాంగులు, నిరుద్యోగులకు 100 రోజులకు రూ. 100 చట్టం వచ్చాక వలసలు నియంత్రించి తద్వారా కూలీల ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడిందన్నారు. చట్టంలో తీసుకొచ్చిన మార్పులతో ఉపాధి హామీ పనికి వెళితే కూలీల అవసరాలు తీరడం లేదని ఇప్పటికీ కూలీల సంఖ్య గణనీయంగా తగ్గిపోయే దుస్థితి నెలకొనడంతో ఇతర కూలీ పనులకు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. వీబీ రాంజీ నూతన చట్టాన్ని రద్దు చేయాలని, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ - 2005 చట్టాన్ని కొనసాగించాలని ఉపాధి, కార్మిక, రైతు, కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం ఈనెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నిద్ర మత్తులో మున్సిపల్ అధికారులు

**-111 జీవోలో అక్రమ కట్టడాలు అడ్డుకునేది ఎవరు?**

**- జేబీఐటి కళాశాల ఎదురుగా యథేచ్ఛ నిర్మాణాలు**



**మొయినాబాద్ : ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని జేబీఐటి ఇంజినీరింగ్ కళాశాల ఎదురుగా 111 జీవో పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలు అధికారుల నిద్ర మత్తును బహిర్గతం చేస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయాల్సిన మున్సిపల్ అధికారులు కళ్లుమూసుకుని వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్రంగా వినిపిస్తున్నాయి. చెరువులు, కుంటలు, వాగులు, వాటి క్యాచ్‌మెంట్ ఏరియాల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని 111 జీవో స్పష్టంగా చెబుతున్నా, వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. జేబీఐటి కళాశాల ఎదురుగా 111 జీవో పరిధిలో భారీగా భవనాలు, షెడ్లు, కమర్షియల్ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నిర్మాణాలు జరుగుతున్న సమయంలో అధికారులు పరిశీలనలు చేయకపోవడం, అనుమతులు లేవన్న విషయాన్ని పట్టించుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కొన్నిచోట్ల ఫిర్యాదులు అందినా చర్యలు లేకపోవడం వల్ల అక్రమార్కులు మరింత ధైర్యం పొందుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలు పదేపదే వినతిపత్రాలు ఇచ్చినా, “చూస్తాం… చూస్తాం” అనే సమాధానాలే తప్ప క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నోటీసులు జారీ చేసినట్టు చూపించి, వాటిని అమలు చేయకుండా వదిలేయడం సాధారణంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యమే 111 జీవో విలువను ప్రశ్నార్థకంగా మారుస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ కట్టడాల వల్ల భవిష్యత్తులో వరదల ప్రమాదం, భూగర్భజలాల నష్టం, పర్యావరణ అసమతుల్యత వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినా సంబంధిత శాఖలు స్పందించకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. “చట్టం పేదలకేనా? పెద్దలకైతే వేరేనా?” అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, జేబీఐటి కళాశాల ఎదురుగా జరుగుతున్న 111 జీవో ఉల్లంఘనలపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలకు సిద్ధమని హెచ్చరిస్తున్నారు,

# పార్కుస్థలాన్ని కాపాడి ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పరచి అందుబాటులోకి తీసుకురావాలి

**- మున్సిపల్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టిన మహేందర్, లోకేష్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ ఆంజనేయ నగర్, రోడ్ నెంబర్--9 లో ఉన్న పార్కు స్థలాన్ని కాపాడుతూ కాలనీ ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేయాలని కోరుతూ ఆంజనేయ నగర్ సభ్యులు మహేందర్, లోకేష ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని, దీక్ష చేస్తున్న ఆంజనేయ నగర్ కాలనీ వాసులకు సంఘీభావం తెలుపుతూ స్వయంగా దీక్షలో కూర్చున్నారు. అనంతరం సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి పార్కు స్థల ప్రాధాన్యతను, కాలనీ ప్రజల అవసరాలను వివరించి సమస్యను పరిష్కరించే దిశగా గట్టి ప్రయత్నం చేశారు. స్పందించిన అధికారులు పార్కు అభివృద్ధి పనులు త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. అధికారుల హామీ నేపథ్యంలో దీక్ష చేపట్టిన మహేందర్, లోకేష్ తో పాటు ఇతర కాలనీ సభ్యులు పరస్పర చర్చల అనంతరం రాజేశ్వరరావు, మహేందర్, లోకేష్ కు కొబ్బరి నీళ్లను అందించి నిరాహార దీక్షను విరమింపచేశారు. ప్రజల కోసం పార్కు అభివృద్ధి జరిగే వరకు తమ మద్దతు కొనసాగుతుందని రాజేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, మూసాపేట్, బాలాజీ నగర్ డివిజన్ బిజెపి నాయకులు అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, డాకయ్య, మల్లేష్ గౌడ్, జీవన్, శేఖర్ గుప్తా, వినోద్ గౌడ్, ఇ.సాయి, పిట్ల మనోహర్, పండుగ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మంగళారం బిఆర్ఎస్ పార్టీ 17వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా పావని జగన్ మోహన్ రెడ్డి

**- గెలిపించండి 17వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా**

**మొయినాబాద్, ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద మంగళారం 17వ వార్డ్ నుంచి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పావని జగన్ మోహన్ రెడ్డి ప్రజల ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. బిఆర్ఎస్ శ్రేణుల భారీ హాజరుతో పెద్ద మంగళారం రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ సందర్భంగా పార్టీ పావని జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇస్తే 17వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తానని తెలిపారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించే బాధ్యత తనదేనని ఆయన హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం, వృద్ధులు, మహిళలు, యువతకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని చెప్పారు. ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తానని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో మొయినాబాద్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, ఆ అభివృద్ధిని 17వ వార్డులో మరింత వేగవంతం చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించి ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు.



## కేంద్రబడ్జెట్ లో తెలంగాణ కి మొండి చేయి,

**- విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారు**

**- జేఎన్టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ మాటల గరాడిగా ఉంది, విద్య రంగం ను పూర్తిగా విస్మరించిందని, తెలంగాణ రాష్ట్రనికి పూర్తిగా మొండి చెయ్యి చూపారని జేఎన్టీ యూహెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎ-రవెల్లి జగన్ అన్నారు విద్యారంగం నిధులు పక్కకి మళ్లించి, పి. హెచ్.డి రీసెర్చ్ స్కాలర్స్ కి ఫేలోషిప్స్ ఇవ్వకుండా, కొత్త రీసెర్చ్ ఆవిష్కరణల ఊసే లేదు, ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, నిరుద్యోగులు, విద్యార్థులు, యువత కేంద్ర ప్రభుత్వం మీద అసంతృప్తి గా ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం మీద అసహనం వ్యక్తం చేశారు. అదేవిదంగా బీజేపీ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్టాల్లో నిధులు ఎక్కువ కేటాయిస్తూ, బీజేపీ ప్రభుత్వం లేని రాష్టలకు మొండి చేయి చూపారని విమర్శిస్తూ కేంద్ర ప్రభుత్వ ని నిలదీశారు.

## సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి, జనవరి 01(ప్రజాజ్యోతి):** చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ (జ ఫౌండేషన్) ఆధ్వర్యంలో నడుస్తున్న సిఆర్ పాలి క్లినిక్ హైదరాబాద్, న్యూ హఫీజ్‌పేట్‌లోని మార్తాండ్ నగర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. ఈ శిబిరంలో డాక్టర్ రజని (సిఆర్ పాలి క్లినిక్ డైరెక్టర్ఆధ్వర్యంలోడాక్టర్ సి అరుణ గైనకాలజిస్ట్,డాక్టర్ కెజియా జనరల్ ఫిజీషియన్,డాక్టర్ రాహిల్ ఆర్థో, ఉస్మానియా జనరల్ హాస్పిటల్డా క్టర్ అజయ్ డెంటల్,డాక్టర్ ప్రశాంతి డెంటల్,ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి బృందం జెఎస్‌పిఎస్ హోమియోపతి ప్రభుత్వ వైద్య కళాశాల నుండి హోమియోపతి వైద్యుల బృందం,డాక్టర్ సునీత. డైరెక్టర్ 350 మంది రోగులకు ఈ శిబిరంలో తమ సేవలను అందించారు. స్థానిక నివాసి అల్లావుద్దీన్ పటేల్ ఈ శిబిరాన్ని నిర్వహించడంలో సహాయం అందించారు శిబిరంలోని రోగులకు ఉచిత అల్లోపతి మందులను కూడా అందించారు. సిఆర్ పాలి క్లినిక్ తరపున డాక్టర్ రజని,ఆయన చేసిన కృషికి అందించిన సేవలకు గాను అల్లావుద్దీన్ పటేల్ కు వాలంటీర్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరాన్ని సిఆర్ పాలి క్లినిక్ సీఓఓ కె విజయలక్ష్మి పర్యవేక్షించారు. డాక్టర్ రజని ఈ సందర్భంగా సిఆర్ పాలి క్లినిక్‌కు చెందిన వైద్యులు సిబ్బంది అందరికీ వారి సేవలకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఇంటికి సంక్షేమం.. కాంగ్రెస్ ధ్యేయం

**- చేతి గుర్తుకే ఓటేసి గెలిపించండి**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దెల శ్రీనివాస్**



**చేవెళ్ల ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):** ప్రతి ఇంటికి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దెల శ్రీనివాస్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దెల శ్రీనివాస్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరే లా కాంగ్రెస్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లతో మమేకమవుతూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

- కెసిఆర్ పై రాజకీయ వేధింపులు మానాలి
- అసమర్థ పాలనకు చరమగీతం
- చంద్రశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలను ప్రపంచమంతా చూస్తోందని భారస నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్కస్ కంపెనీలా మారిందని విమర్శించారు. చట్టాన్ని గౌరవిస్తానని కేసీఆర్ చెప్పినా ఎందుకు క్షక్ష సాధిస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు సిట్ పేరిట నోటీసులివ్వడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. కాగా ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా భారస నాయకులు ఎల్. బి. నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట్ లో టిఆర్ఎస్ తిలక్, లింగాల రాహుల్ తో కలిసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. అలాగే చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చైతన్యపురి చౌరస్తా దగ్గర రోడ్ పై కూర్చుని ధర్నా చేసి నిరసన తెలుపడంతో చైతన్యపురి పోలీస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్యపురి మాజీ కార్పొరేటర్ విట్టల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, నాగలక్ష్మి, త్రివేది, రాపోలు సుధాకర్, అజయ్, చిన్న యాదవ్, ప్రవీణ్ చారీ, జలంధర్, కిరణ్, నరేష్, నవీన్, శ్రీధర్, గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఈ నెల 13నుండి 16వరకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



**తలకొండపల్లి ఫిబ్రవరి01(ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామ సమీపంలో ఎత్తైన కొండలతో కూడిన మల్లప్ప గుట్టపై వెలిసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 13న ప్రారంభం కానున్నట్లు ఆలయ ఛైర్మన్ ఏమిరెడ్డి కౌశల్య, గౌరవ అధ్యక్షులు ఎమిరెడ్డి పాండురంగరెడ్డి, ఆలయ ప్రెసిడెంట్ మాకం పాండయ్యలు తెలిపారు. మల్లప్పగుట్టపై శ్రీ మల్లికార్జున స్వామి దశమి వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం స్వామివారి ప్రసాదాలు లడ్డు, పులిహోర, కొబ్బరికాయ వేలంపాట ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై కొబ్బరికాయ వేలంపాటలో రూ. 1లక్ష 83వేల రూపాయలు వేలంపాట పాడి చెన్నారం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి సొంతం చేసుకున్నారు. అలాగే లడ్డు, పులిహోర ప్రసాదాలను ఎడవెల్లి గ్రామానికి చెందిన డి. సత్యం వేలంపాటలో రూ. 93వేలు పాడి కైవసం చేసుకున్నారు. దానితో పాటు ఆలయం వద్ద భక్తులకు టి మరియు స్నాక్స్ వితరణ కోసం రూ. 6వేల రూపాయలు వేలంపాటలో ఆలయ పూజారి విశ్వేశ్వర్ దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎమిరెడ్డి కౌశల్య, గౌరవ అధ్యక్షులు ఎమిరెడ్డి పాండురంగారెడ్డి, ప్రెసిడెంట్ మాకం పాండయ్య, సెక్రెటరీ మల్లారెడ్డిలతో పాటు వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల యాత్నాలు

- సిట్ విచారణ పేరుతో కెసిఆర్ పై కక్ష సాధింపు చర్యలు
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్
- మాజీ సీఎం కేసీఆర్ షిఫ్ట్ పేరుతో ఉపయోగించడాన్ని ఖండిస్తూ శంషాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్న
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నం, అడ్డుకున్న పోలీసులు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి)** ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల యాత్నాలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు మంచర్ల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సారథి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా మోపిన సిట్ విచారణను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజావ్యతిరేక పాలనకు నిరసనగా శంషాబాద్ డివిజన్, కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అంబెద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా ఆందోళన దిగారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసేందుకు వ్యాప్తించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలతోనే కేసీఆర్ కుటుంబమే లక్ష్యంగా చేసుకుని అక్రమ విచారణలు చేపడుతున్నారని మండిపడ్డారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన తీర్పులకు విరుద్ధంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని అన్నారు. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్ష గొంతులను అణిచివేయాలనే కుట్రలో భాగంగానే ఈ సిట్ డ్రామా కొనసాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఈ కుట్రలకు బీఆర్ఎస్ శ్రేణులు ఏమాత్రం భయపడరాని, ప్రజల మద్దతుతో ప్రశ్నిస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను అందరూ నిచితంగా గమనిస్తున్నారని సరైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి యువత రెడ్డికి గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొలన్ ప్రదీప్ రెడ్డి, కొనమొల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, చిన్నగండు రాజేందర్, మల్లేశ్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, హన్మంత్ ముదిరాజ్, రాచమళ్ళ జయసింహ, గుంటి చరణ్, పెట్రోల్ సాయి, రమేశ్, పరంధాములు, రఘు రెడ్డి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- కొత్వాల్ గూడలో ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం
- పాల్గొని మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి)** మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ కూడ లో ఆదివారం ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొత్వాల్ గూడ లోని మల్లన్న స్వామి దేవాలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాల వేడుకలు జరుగుతాయని ప్రతి సంవత్సరం ఈ వేడుకలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ జాతర మహోత్సవాలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగే విధంగా స్వామి వారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండే విధంగా దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గణేష్ గుప్త, మహేందర్ రెడ్డి, లింగం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గుప్తా, అశోక్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు.

# చిలుకూరు బిఆర్ఎస్ పార్టీ 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా చదువు శ్రీలత రామచందర్

- ఓటేసి గెలిపించండి... 1వ వార్డుకు సైనికుడిగా పని చేస్తా

**మొయినాబాద్ ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు 1వ వార్డు నుంచి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా చదువు శ్రీలత రామచందర్ బరిలోకి దిగారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. బిఆర్ఎస్ శ్రేణుల ఉత్సాహంతో వార్డులో రాజకీయ సందడి నెలకొంది. ఈ సందర్భంగా శ్రీలత రామచందర్ మాట్లాడుతూ, ప్రజలు తనను ఆశీం-ర్వదించి గెలిపిస్తే 1వ వార్డు అభివృద్ధిని తన ప్రధాన లక్ష్యంగా తీసుకుని పని చేస్తానని తెలిపారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల సమస్యలను క్రమంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్నా ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకుని వెంటనే పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తానని స్పష్టం చేశారు. వార్డులోని పేదలు, మహిళలు, వృద్ధులు, యువత సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని చెప్పారు. ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పని చేస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తనను ఓటేసి గెలిపించి, 1వ వార్డు అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని శ్రీలత రాంమచందర్ ప్రజలను కోరారు.



# కెసిఆర్ కుటుంబంపై సిఎం రేవంత్ రెడ్డి కక్షసాధింపు చర్యలు

-ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను దృష్టి మళ్లించేందుకే సిట్ నోటీసులు

-శంషాబాద్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్

-కెసిఆర్ కు సీట్ నోటీసు ఇవ్వడానికి వ్యతిరేకిస్తూ శంషాబాద్ మండలం పెద్ద తుప్పరలో బిఆర్ఎస్ పార్టీ ఆందోళన



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి)** కెసిఆర్ కుటుంబంపై సిఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కు సిట్ నోటీసు ఇవ్వడాన్ని ఖండిస్తూ ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేయకుండా ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి విచారణల పేరుతో ప్రతిపక్ష పార్టీ నాయకులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలకే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రజల్లో పూర్తిగా వ్యతిరేకత వచ్చిందని ఆ వ్యతిరేకతను దృష్టి మళ్లించేందుకే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం పై సీట్ నోటీసులు ఇస్తూ రాజకీయ కక్ష సాధింపు చేస్తున్నారన్నారు. ఎంత విచారణ చేసినా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కడిగిన మొత్తంలో బయటకు వస్తారన్నారు. రాబోయే రోజుల్లో పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మశీచర్ల మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, గ్రామ సర్పంచ్ సుమలత రాజు యాదవ్, ఉపసర్పంచ్లు శేఖర్, గోవింద్ నాయక్, వార్డు సభ్యులు అశోక్,నరేష్,చెన్నాకేశవ్,రాజు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు శశికాంత్, రాజు, లక్ష్మయ్య గౌడ్,మల్లారెడ్డి, గోపాల్ నాయక్, కుమార్, గౌతమ్, నరసింహ, వెంకటయ్య, కేశవ్, శేఖర్, స్వామి, కుమార్, మహేందర్ నాయక్, శ్యాం కుమార్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి కాలనీ లో కమిటీ హాల్ ప్రారంభోత్సవం

-జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని రాజరాజేశ్వరి కాలనీ ఫేస్ -2 లో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీవాసులు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్న కాలనీ సంక్షేమ సంఘ భవనమును జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్తానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నేను గెలిచిన తర్వాత మొదటిగా రాజరాజేశ్వరి కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు చేసిన అనంతరం సీసీ రోడ్డుల నిర్మాణం కూడా చేయడం జరిగింది. బొమ్మల గుడి ప్రాంతం నుండి డబుల్ బెడ్ రూమ్ వరకు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్డు పాడైపోవడంతో, గత నెల రోజుల క్రితం అధికారులతో కలిసి పర్వేక్షించి సుమారు రూ:-2.కోట్ల నిధులతో 23" ఫీట్ల రోడ్డును నిర్మించుకోబోతున్నామని తెలియజేశారు. కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు ప్రతి ఒక్కరు తమ తోచినందుకు సహాయం చేసుకుని ఒక ప్రైవేట్ స్థలంలో నిర్మించిన ఇల్లును తీసుకొని మీ సంక్షేమ సంఘ భవనం ఏర్పాటు చేసుకున్న మీ అందరూ ఏకమై ఒక తాటిపై ఉండి అనిత్యం ఇలానే ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ మీ అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కే.మాధవరెడ్డి, కే.శ్రీనివాసరెడ్డి,కిరణ్ రెడ్డి, యాదగిరి,సామ మాధవరెడ్డి,జంగయ్య, మురళి,శ్రీకాంత్ రెడ్డి,లింగస్వామి,పద్మ, పుష్ప,అనిత,శ్రీలత, ఇంద్ర,లత మరియు కొండల్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,నక్క రాజేష్ గౌడ్,ప్రమోద్ రెడ్డి, వెంకట్ రమణ గౌడ్,ప్రవీణ్ గౌడ్,సాయి రామ్ గౌడ్,రమేష్ చారి,జయ తేజ, బాలాజీ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లిలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

## -కారు జోరును ఆపేది లేరు



**మొయినాబాద్ ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. పార్టీ ఎన్నికల గుర్తైన కారు జోరుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇంటింటి ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ప్రజలను కలుస్తూ తమ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా యెన్కెపల్లి మెథడిస్ట్ చర్చిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా సందర్శించి చర్చ్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముదిగొండ సురేష్ యాదవ్, 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అమ్డాపుర్ సునీల్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, తాము గెలిచిన వెంటనే మెథడిస్ట్ చర్చికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే యెన్కెపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే తమ విధానమని చెప్పారు. ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో బిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని నాయకులు ప్రజలను కోరారు.



# కేంద్ర వార్షిక బడ్జెట్ 2026-27 పై కాంగ్రెస్ సమీక్ష

-రాష్ట్రానికి రావాల్సిన కేటాయింపులపై టీపీసీసీ దృష్టి

-మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, ఫిబ్రవరి 01,(ప్రజా జ్యోతి)** కేంద్ర వార్షిక బడ్జెట్ 2026-27ను ఇవాళ పార్లమెంట్ లో ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టనున్నారు. అయితే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, కేటాయింపులపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిశితంగా గమనించనుంది. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పన్నుల రూపంలో తెలంగాణ కేంద్రానికి చెల్లిస్తున్న నిధులపై కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమీక్షించనున్నారు. అందువల్ల బడ్జెట్ కేటాయింపుల పరిశీలనలో టీపీసీసీ నేతలతో కె ఎల్ ఆర్ పాల్గొంటారు. ఆయన పాల్గొనాల్సిన కార్యక్రమాలను రద్దు చేయాల్సి వచ్చినందుకు చింతిస్తున్నామని ముఖ్యంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు చేసి వీబీ జీరామ్ జీని కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ పథకానికి యథావిధిగా కొనసాగించాలని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఉద్యమం కొనసాగిస్తుంది. మధ్యతరగతి ఎదురు చూస్తున్న కేంద్రపద్దులో ఆదాయపన్ను, రైల్వేలు, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆర్ ఆర్ ఆర్, విమానాశ్రయాలు, కొత్త ప్రాజెక్టులకు రాష్ట్రం నుంచి డి పి ఆర్ లను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి పంపింది.
ఊరిస్తున్న కేంద్ర బడ్జెట్ ఏమాత్రం తెలంగాణకు న్యాయం చేస్తుందని టీపీసీసీ నేతలతో కలిసి లక్ష్మారెడ్డి పూర్తి బడ్జెట్ నివేదికను పరిశీలించనున్నారు.



# సీసీ కెమెరాల ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** శ్రీరామ హిల్స్ కాలనీ, మాన్సూరాబాద్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి దాత మరియు ముఖ్య అతిథిగా హాజరై, కాలనీ భద్రతకు తోడ్పడిన బిజెపి సీనియర్ నాయకులు, మాన్సూరాబాద్ మట్నురిశెట్టి సంతోష్ కుమార్ గారికి శ్రీరామ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనఎల్‌బీ నగర్ సీఐ కె. వినోద్ కుమార్ వనస్థలిపురం సీఐ మహేష్ సీఐ దేప జలేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు. తెలియజేశారు ఈ కార్యక్రమం విజయవంతం చేసిన కాలనీ సభ్యులందరికీ శ్రీరామ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిర్ర జైపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు

# శంషాబాద్ ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో సమతాకుంభ్--2026

-శ్రీరామానుజాచార్య 108 దివ్యదేశాల 4వ బ్రహ్మోత్సవాలు





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి)** రంగా రెడ్డి జిల్లా శంషాబాద్ ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఆదివారం త్రిదండి చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలో సమతాకుంభ్--2026 బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీరామానుజా చార్య 108 దివ్యదేశాల 4వ బ్రహ్మోత్సవాల రెండొవ రోజు ఉదయం యాగశాలలో ప్రత్యేక ఆరాధనలు, తీర్ధగోష్టి నిర్వహించారు. మాఘమాస పూర్ణిమ సందర్భంగా భక్తులకు త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రవచనం చేశారు. ఈ పూర్ణిమ అత్యంత పవిత్రమైనదిగా, విశేష ప్రభావం కలిగినదిగా స్వామి తెలిపారు. మొదటి రోజున జరికిన గరుడ వాహనంపై ఊరేగిన 18 దివ్యదేశ మూర్తులకి తిరుమంజన సేవలు నిర్వహించి, అనంతరం అభిషేకం చేశారు. సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం అనంతరం 19వ దివ్యదేశం నుండి 36వరకు దివ్యదేశాధీశులకు 18 గరుడ సేవలు జరిగాయి. ప్రసాద గోష్ఠితో ఆదివారం కార్యక్రమం సంపూర్ణం అయింది సాకేత రామయ్య చంద్రప్రభ వాహనంపై దర్శనం ఇచ్చారు.

## సేవకుడిలా పనిచేస్తా.. గెలిపించండి

### - 14 వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### - బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలారి యాదయ్య



**చేవెళ్ల, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు సేవకుడిలా పనిచేస్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలారి యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి ఆశీర్వాదం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... వార్డు అభివృద్ధికి సేవకుడిలా పని చేస్తానని తెలిపారు. ప్రజలందరికీ అందుబా టులో ఉంటూ సమస్య రహిత వార్డుగా తీర్చిదిద్దుతానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం చెందిందని గుర్తు చేశారు. కెసిఆర్ పాలనలో ప్రజలు సుఖస ం తోషాలతో సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉండేవారని తెలిపారు. రానున్న రోజుల్లో కెసి ఆర్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలిచి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంటామన్నారు. ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు.

## అమ్మసాని రాజిరెడ్డి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు

### - సీసీ కెమెరాలను ప్రారంభించిన మేడిపల్లి డీఐ ఎలక్షన్ రెడ్డి, కొత్త కిషోర్ గౌడ్.



**మేడిపల్లి ( ప్రజా జ్యోతి) :** ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితులను గుర్తించ డానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని మేడిపల్లి డీఐ ఎలక్షన్ రెడ్డి ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లు అన్నారు. జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ పరిధి అమ్మసాని రాజిరెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇరవై సీసీ కెమెరాలను మేడిపల్లి డీఐ ఎలక్షన్ రెడ్డి ,ఎస్సై నర్సింగ్ రావు ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రదాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లు ముఖ్య అథిదులుగా హాజరై ప్రారంబించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాం కేతికతతో సీసీ కెమోరాలు అందుబాటులోని వస్తున్నట్లు తెలిపారు. నేరాలను నియ ంత్రించేం దుకు, అసాంఘికకార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతవరణం కల్పించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రతి కాలనీ లలో సీసీ కెమెరా లను ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన అమ్మసాని రాజిరెడ్డి కాలనీ వాసులను డీఐ ఎలక్షన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షుడు రాజిరెడ్డి ,ప్రదాన కార్యదర్శి సంపత్ ,కాలనీ వాసులు మల్లేష్ ,శ్రీనివాస్ లతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అండగా ఉంటా...అభివృద్ధి చేస్తా

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధవల్గారి గోపాల్ రెడ్డి

### - జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**చేవెళ్ల ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):** వార్డు ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని 8 వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధవల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను నేరుగా కలిసి అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలకు అండగా ఉండి అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రభుత్వం నుండి అత్యధిక నిధులు మంజూరు చేయించి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, ప్రజల సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. అలాగే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు. ప్రజలంతా ఆశీర్వదించి గెలిపిస్తే పామెన వార్డును మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

## కేఎల్ఆర్ సహకారంతో బాచుపల్లి గ్రామానికి నిధులు మంజూరు

### - బాచుపల్లి గ్రామానికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన

### - కె ఎల్ ఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన

### - బాచుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొంతం యుగంధర్ రెడ్డి



**మహేశ్వరం, ఫిబ్రవరి 01, (ప్రజా జ్యోతి)** కేఎల్ఆర్ సహకారంతో బాచుపల్లి గ్రామానికి నిధులు మంజూరు చేయడం పట్ల బాచుపల్లి గ్రామ సర్పంచ్ కొంతం సబితా యుగంధర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యుగంధర్ రెడ్డి అధ్యక్షతన మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి కేఎల్ఆర్ ని మర్యాదపూర్వకం తుక్కుగూడ పార్టీ కార్యాలయంలో కలవడం జరిగింది. బాచుపల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ నుండి ఐ మాక్స్ లైట్లు 12 లక్షలు, ఎస్సీ బస్తీలో 10 లక్షల అండర్ డ్రైనేజీ 20 లక్షల సిసి రోడ్లు మంజూరు చేసి ప్రొజెటింగ్స్ ఇవ్వడం జరిగింది జరిగిందని యుగంధర్ రెడ్డి అన్నారు. కేఎల్ఆర్ సహకారంతో నిధులు మంజూరు చేయడం పట్ల కేఎల్ఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాచుపల్లి గ్రామానికి కొత్తగా 1100 మీటర్లు అండర్ డ్రైనేజీ, 1100 మీటర్లుసిసి రోడ్లు అదేవిధంగా ఆమ్లెట్ విలేజి పెరుగుడంలో 500 మీటర్ల డ్రైనేజీ, 500 మీటర్ల సిసి రోడ్ కొత్తవి కావాలని సార్ కు లెటర్ ద్వారా తెలపడం జరిగింది. అదేవిధంగా కందుకూర్ విద్యుత్ అధికారి కి కె ఎల్ ఆర్ ఫోన్ చేసి బాచుపల్లి సమస్యలు ఉంటే వీలైనంత తొందరలో పరిష్కారం చేయమని ఆదేశించారు. అదేవిధంగా కందుకూర్ ఏఈ ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ కృష, ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడువై రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎం శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యెన్కెపల్లి 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముదిగొండ ప్రభాకర్ యాదవ్ మేనిఫెస్టో విడుదల

### - విద్య, క్రీడలు, మహిళలు, రైతులు, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం



**మొయినాబాద్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి)** బీజేపీ యెన్కెపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముదిగొండ ప్రభాకర్ యాదవ్ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గెలుపు సాధించిన వెంటనే వార్డు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. విద్య రంగానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తామని ఆయన తెలిపారు. పాఠశాలల అభివృద్ధి పనులు, ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్ అభివృద్ధి, అంగన్వాడీ స్కూళ్ల అభివృద్ధి చేపడతామని ప్రకటించారు. 10వ తరగతి టాపర్ విద్యార్థులకు ఉచిత స్కాలర్‌షిప్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత బుక్స్ ఉ బ్యాగ్స్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. క్రీడల అభివృద్ధిలో భాగంగా వచ్చే ఐదేళ్లలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్పోర్ట్స్ క్యాలెండర్ నిర్వహణ, ప్రతి ఆరు నెలలకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏరా ్పటు చేస్తామని తెలిపారు. ఆడపడుచుల సంక్షేమానికి కళ్యాణలక్ష్మి కింద రూ. 31,000, ఆరు నెలలు నిండిన గర్భిణీ స్త్రీలకు పోషకాహారానికి రూ. 15,000, సుకన్య సమృద్ధి యోజన కింద ప్రతి ఆడబిడ్డకు రూ. 5,000 జమ చేస్తామని ప్రకటించారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. అర్హులైన వృద్ధు లు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు, రైతులకు ఆధునిక అవగాహన సదస్సులు, ప్రతి భూమికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. గ్రామాభి వృద్ధిలో భాగంగా ప్రతి వీధికి సోలార్ లైట్లు, సీసీ కెమెరాలు, దేవాలయాల పునర్నిర్మాణం, స్వచ్ఛ భారత్, పల్లె పచ్చదనం కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు. మాల కుంట అభివృద్ధి, రిటైనింగ్ వాల్, జాగి ంగ్ పార్క్, వైకుంఠధామం అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు. అకస్మాత్తుగా లేదా అనారోగ్యంతో మరణించిన కుటుంబాలకు రూ. 15,000 సహాయం, జనన సర్టిఫికెట్, కుల సర్టిఫికెట్, రేషన్ కార్డు సులభతరం చేస్తామని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తామని ఆయన తెలిపారు.

## పేదలకు అందని ద్రాక్షలా కేంద్ర బడ్జెట్

### - వేతన జీవులకు లభించని ఆదాయ పన్ను ఊరట

### - తెలంగాణ రాష్ట్ర అవసరాలకు చోటు దక్కని కేంద్రబడ్జెట్

### - కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా నిర్మలమ్మ పద్దు

### - యువత, మహిళలు, సాగు రంగాలను పట్టించుకోని కేంద్రం

### - ఎలక్ట్రిక్ వాహనాలు, ఉపాధి హామీని గాలి కొదిలేసిన మోడీ సర్కార్

### - మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, ఫిబ్రవరి 01, (ప్రజా జ్యోతి)** రోజువారీగా చిన్న ఉద్యోగాలు చేసే మధ్యతరగతి ప్రజలు ఆదాయపన్నుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అవన్నీ అడిఆశలు అయ్యాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ రిటర్న్లు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా మార్పులు చేస్తారని వేతన జీవులు ఆశపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వీబీ జీరామ్ జీకి భారీగా నిధులు కేటాయిస్తారని భావించామని కె ఎల్ ఆర్ తెలిపారు. కనీసం పేదలకు రోజువారీ కూలీలను సైతం పెంచలేదని రాష్ట్రాలపై పెనుభారం మోపారని కిచ్చెన్న తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థలకు మేలు చేసేలా.. హైటెక్ బడ్జెట్ తప్పా... పేదల సంక్షేమానికి ఏమాత్రం బడ్జెట్ లో సరైన కేటాయింపులు చేయలేదని విమర్శించారు. తెలంగాణకు రైల్వే లైన్లు, కోచ్ ఫ్యాక్టరీ, విమానాశ్రయాల అభివృద్ధి, భారత్ ఫ్యూచర్ సిటీ, మెట్రో కారిడార్, నిరుద్యోగం రూపు మాపేందుకు, ఉద్యోగ, ఉపాధి మార్గాలు, కొత్త జాతీయ రహదారులకు బడ్జెట్ లో ఏమాత్రం కేటాయింపులు లేకపోవటం కాంగ్రెస్ ప్రభుత్వంపై వివక్ష చూపిందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పై కిచ్చెన్నగారు మండి పడ్డారు. యువత, మహిళ సంస్కరణలను ఎన్డీఏ ప్రభుత్వం విస్మరించిందని లక్ష్మారెడ్డి ఆరోపించారు. తెలుగింటి ఆడపడుచు... 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినా అంకెల గారడీ తప్పా... పేద, మధ్య తరగతి, రైతు, మహిళలకు ఒరిగింది ఏమీ లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్రబడ్జెట్ లో ఎలాంటి చర్యలు తీసుకోలేదని లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి విమర్శించారు.



# కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నిస్తే సిట్ నోటీసులా? ఇదెక్కడి ప్రభుత్వం

- మచ్చలేని నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ప్రదాత కేసీఆర్‌కు సిట్ నోటీసులపై తీవ్రంగా ఖండించిన
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం, ఫిబ్రవరి 01,(ప్రజా జ్యోతి)** మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి కేవలం రాజకీయ కక్షతోనే, ఎలాంటి పక్కా ఆధారాలు లేకుండాఫోన్ ట్యాపింగ్ అనే అక్రమ కేసు పేరిట విచారణ పేరుతో కేసీఆర్ గారికి నోటీసులు జారీ చేసినరేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగామహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ నల్ల జెండాలను ప్రదర్శిస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు బాలాపూర్ చౌరస్తా వద్దభారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యేసబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించినందుకే,కేసీఆర్ గారిపై నోటీసులు జారీ చేయడం,స్పష్టమైన రాజకీయ ప్రతీకార చర్య అని విమర్శించారు. పరిపాలనలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి చీప్ ట్రిక్కులు పాల్పడుతోందని అన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని రాజకీయ ఎత్తుగడలు వేసినా రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లోబీఆర్ఎస్ పార్టీ భారీ నుంచి అతి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమనిసబితా ఇంద్రారెడ్డి గారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గంతో పాటు నలుమూలల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు భారీగా తరలివచ్చి నిరసనలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఇంద్రా నగర్ ప్రజల జీవితం మురుగునీటిలో మునిగింది

- బడంగ్పేట్ సర్కిల్‌లో పాలకులు--అధికారుల ఘోర నిర్లక్ష్యం
- దోమల వల్ల జ్వరాలు, రోగాలు వ్యాపిస్తున్నా పాలకులకు కనబడటం లేదా?
- ప్రజల ప్రాణాలకంటే రాజకీయ కార్యక్రమాలే ముఖ్యమా?
- ఇంద్రా నగర్ ప్రజలందరితో కలిసి బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- బడంగ్‌పేట బిజెపి అధ్యక్షుడు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి








**మహేశ్వరం, ఫిబ్రవరి 01, ( ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్, బడంగ్పేట్ సర్కిల్ 61వ డివిజన్ కుర్మల్ గూడా -- ఇంద్రా నగర్ లో దాదాపు 4000 మంది ప్రజలు నివసిస్తున్నప్పటికీ, ఇప్పటికీ అవుట్‌లెట్ డ్రైనేజీ లేకపోవడం పాలన ఎంత దివాళా తీసిందో స్పష్టంగా చూపిస్తోందనిబడంగ్‌పేట బిజెపి అధ్యక్షుడు రాళ్ల గూడం రామకృష్ణారెడ్డి అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో 12 సెప్టిక్ ట్యాంకులు ఏర్పాటు చేయగా, అవి నిండిపోయి గత కొద్ది రోజులుగా మురుగు నీరు బయటకు వచ్చి చెరువులా నిలిచిపోయింది. కాలనీలో అడుగు వేయాలంటే మురికి నీరు, దుర్గంధం, దోమల దాడి -- ఇదే పరిస్థితి ఉందని దోమల వల్ల జ్వరాలు, రోగాలు వ్యాపిస్తున్నా పాలకులకు కనబడటం లేదా? ప్రజల ప్రాణాలకంటే రాజకీయ కార్యక్రమాలే ముఖ్యమా? అని ఇదే కాలనీలో కొన్ని రాజకీయ పార్టీలు పార్టీ చేరికలు, హడావుడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి కానీ ప్రజలు మురుగునీటిలో బతుకుతున్న దృశ్యం మాత్రం వారికి కనిపించడం లేదని ఇది ప్రజలపై చేస్తున్న నిర్లక్ష్యానికి పరాకాష్ఠ అని ఆయన అన్నారు. బడంగ్పేట్ సర్కిల్ ప్రజల సమస్యలను రాళ్లగూడం రామకృష్ణారెడ్డి పదేపదే అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా ఏ అధికారి స్పందించకపోవడం దారుణమైన పాలనా వైఫల్యం ప్రజలు కట్టిన పన్నులతో జీతాలు తీసుకొని, ఏసీ గదుల్లో కూర్చోవడానికి మీరు అధికారులు కాలేదు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే మీ బాధ్యత అని రామకృష్ణారెడ్డి గారు తీవ్రంగా హెచ్చరించారు. ఇంద్రా నగర్‌లో తక్షణ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోతే, ప్రజల ఆరోగ్య సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోకపోతే, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రా నగర్ ప్రజలందరితో కలిసి బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని రాళ్ల గూడం రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు ఏనుగు రాంరెడ్డి, వేణుగోపాల్, నరేష్, శ్రీనివాస్ చారి, ఆంజనేయులు యాదవ్, ప్రవీణ్ గౌడ్, పవన్, సతీష్ నంద, చైతన్య, సుధాకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో వీరమరణం: కానిస్టేబుల్ సౌమ్య ధైర్యానికి సీపీ సజ్జనార్ సెల్యూట్





**శేరిలింగంపల్లి, జనవరి 01 (ప్రజాజ్యోతి):** గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో దుండగులు ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య ను కారుతో ఢీకొట్టి పారిపోయారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సౌమ్య శనివారం రాత్రి నిమ్స్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. జనవరి 23న ఈ ఘటన చోటు చేసుకొగా.. దాదాపు 9 రోజులు మృత్యువుతో పోరాడి ప్రాణాలు కోల్పోయింది. తన డ్యూటీ నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య మృతి పట్ల నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మత్తు రక్కసిని అంతం చేసేందుకు ఆమె చూపిన సాహసం వెలకట్టలేనిదని, రక్తమోడుతున్నా వెనకడుగు వేయకుండా పోరాడిన ఆమె త్యాగం నిరుపమానమని కొనియాడారు. గంజాయి మాఫియా వాహనంతో తొక్కించి కిరాతకంగా చంపడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, సమాజ రక్షణ కోసం ప్రాణాలర్పించిన ఆ వీరనారి ధైర్యానికి మనస్ఫూర్తిగా నివాళులర్పించారు. ఈ ఘటన కేవలం ఒక విషాదం మాత్రమే కాదని, గంజాయి మాఫియా ఎంతలా పేట్రేగిపోతుందో చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని సజ్జనార్ పేర్కొన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల ముప్పు సమాజానికి ఎంతటి ప్రమాదకరంగా మారిందో సౌమ్య మరణం హెచ్చరిస్తోందని ఆయన ట్వీట్ చేశారు. విధి నిర్వహణలో అమరురాలైన సౌమ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, మాదక ద్రవ్యాలపై పోరాటం ఆగిపోదని ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.

# దేశ రక్షణ వీరుడికి బీఎస్ ఆర్ ఘన సత్కారం

## సైన్యంలో 25 ఏళ్ల సేవలు అందించిన ఉరడి శ్రీనివాస్‌కు ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఘన స్వాగతం



**యాలాల ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి** యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామానికి చెందిన ఉరడి శ్రీనివాస్ భారత సైన్యంలో 25 సంవత్సరాల పాటు సేవలు అందించి ఇటీవల పదవీ విరమణ చేయడం గర్వకారణమనిబుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నా రు. ఈ సందర్భంగా ఉరడి శ్రీనివాస్ ని ఆయన ఆత్మీయంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. సైన్యంలో సేవల సందర్భంగా ఎదురైన కష్టాలు, సవాళ్లు, దేశ భద్రత కోసం సైనికులు చేస్తున్న త్యాగాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. దేశ సేవలో జీవితాన్ని అంకితం చేసిన సైనికులు సమాజానికి ఆదర్శమని, వారి సేవలను ఎల్లప్పుడూ గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.



# ఫిబ్రవరి 28 వరకు జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

## --వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి01(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 1 నుంచి 28వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ప్రజా జీవనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడం నిషేధమని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు గుంపులుగా చేరే కార్యక్రమాలకు అనుమతి తప్పనిసరిగా అవసరమని తెలిపారు. పండుగలు లేదా రాజకీయ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి నిర్వాహకులు కనీసం వారం రోజుల ముందుగా సంబంధిత పోలీసు అధికారులకు దరఖాస్తు చేసి లిఖితపూర్వక అనుమతి పొందాలని సూచించారు. అనుమతి పొందినప్పటికీ నిర్ణయించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ధ్వని కాలుష్యానికి కారణమయ్యేలా లౌడ్ స్పీకర్లను పరిమితికి మించి ఉపయోగించరాదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించినా, రహదారులను దిగ్బంధించి ప్రజలకు ఇబ్బందులు కలిగించినా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) వంటి మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని చెప్పారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేలా పోస్టులు పెట్టినా లేదా షేర్ చేసినా ఐటీ యాక్ట్, 30 పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా ప్రజలంతా పోలీసు శాఖకు సహకరించి, చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని జిల్లా ఎస్పీ కోరారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణం





**యాలాల్ (ఫిబ్రవరి 01) ప్రజా జ్యోతి** యాలాల్ మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శివభక్తుల మధ్య శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. జంగం బిచ్చయ్య స్వామి వేద మంత్రోచ్చారణల నడుమ శివపార్వతుల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించగా, మంగళ వాయిద్యాల మధ్య కళ్యాణ వేడుక భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అర్చకులు శివపార్వతుల దివ్య దాంపత్య మహిమను వివరించారు. కళ్యాణాన్ని దర్శించుకున్న భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వల్ల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని భక్తులు తెలిపారు.

# వికారాబాద్‌లో ఎకో టూరిజం అభివృద్ధి పనుల పరిశీలన

## -అధికారులకు పీసీసీఎఫ్ డా. సి. సువర్ణ కీలక సూచనలు





**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 1(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో చేపడుతున్న ఎకో టూరిజం అభివృద్ధి పనులను ఆదివారం తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (హెచ్ ఓ ఎఫ్ ఎఫ్) డా. సి. సువర్ణ,పరిశీలించారు. ఆమెతో పాటు చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, చార్మినార్ సర్కిల్ డాక్టర్ ప్రియాంక వర్గీస్, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయక్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతగిరి అర్బన్ పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు పరిశీలించి, పనుల నాణ్యత, వేగంపై అధికారులకు తగిన సూచనలు చేశారు. నగర్ వన్ యోజన పథకం కింద కొడంగల్ రేంజ్‌లోని అప్పాయిపల్లి అర్బన్ పార్క్, పరిగి రేంజ్‌లో జాఫర్‌పల్లి అర్బన్ పార్క్, తాండూర్ రేంజ్‌లో గొట్లపల్లి అంతారం అర్బన్ పార్క్, వికారాబాద్ రేంజ్‌లో అనంతగిరి అర్బన్ పార్క్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే కాడా నిధులతో కొడంగల్ రేంజ్ పరిధిలోని బొంరాస్‌పేటలో మరో అర్బన్ పార్క్ ఏర్పాటు పనులు వేగంగా కొనసాగుతున్నాయని డా. సి. సువర్ణ తెలిపారు. అనంతరం వికారాబాద్ రేంజ్ మోతుకుపల్లి సెక్షన్ పరిధిలోని ఎన్కతల గ్రాస్ ల్యాండ్స్‌ను కూడా అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రైవేటు క్వారీలో అరుదైన పక్షి జాతికి చెందిన ఇండియన్ రాక్ ఈగిల్–ఔల్ (బుబో బెంగాలెన్సిస్)ను గుర్తించిన వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రాఫర్ మనోజ్ విట్టేపు ని, అలాగే ఆ పక్షి సంరక్షణకు సహకరిస్తూ పిల్లలు ఎగిరి వెళ్లే వరకు క్వారీ పను లు నిలిపివేసిన క్వారీ యజమాని ఎన్. లక్ష్మారెడ్డి ని ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. వికారాబాద్ జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని డాక్టర్ ప్రియాంక వర్గీస్ తెలిపారు. పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్నేహ మెహ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి జి. జ్ఞానేశ్వర్, వికారాబాద్ రేంజ్ ఆఫీసర్ కె. శ్యామ్ కుమార్‌తో పాటు అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అజయ్ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన బుయ్యాన్ని శ్రీనివాస్ రెడ్డి



**బషీరాబాద్ ఫిబ్రవరి 01 ప్రజా జ్యోతి** బషీరాబాద్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తండ్రి కిషన్ ప్రసాద్ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్ బి ఓ ఎల్ సీఈఓ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుయ్యాన్ని శ్రీనివాస్ రెడ్డి ఆదివారం బషీరాబాద్‌లోని అజయ్ ప్రసాద్ నివాసానికి చేరుకున్నారు. కిషన్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అజయ్ ప్రసాద్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్టసమయంలో కుటుంబ సభ్యులందరికీ ధైర్యాన్ని కల్పించారు. కిషన్ ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిట్ విచారణపై బిఆర్ఎస్ ఆగ్రహం

## --నిరసనలతో దద్దరిల్లిన ఇందిరా చౌక్
## -భారీగా నిలిచిపోయిన వాహనాలు
## -ఇబ్బందులకు గురైన ప్రయాణికులు ప్రజలు
## --కాంగ్రెస్ సర్కార్ తీరుపై ఆగ్రాహించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
## --నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కార్యకర్తలు





**తాండూరు ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి:-**రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ కక్ష సాధింపులో భాగంగా మాజీ ముఖ్య మంత్రి, తెలంగాణ ఉద్యమకారుడు కేసీఆర్ ను షిట్ అధికారుల వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నేత్రుత్వంలో తాండూరు పట్టణం ఇంద్ర చౌక్ వద్ద నిరసన ధర్నా చేపట్టారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. అదేవిదంగా నల్లని వస్త్రాలు, నల్ల జెండా, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అదేవిదంగా శాంతియుత నిరసన తెలుపుతూ మానవహారం ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. అనంతరం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి 10 ఏండ్ల పాటు ముఖ్యమంత్రిగా సేవాలాందించిన కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్యపూరితమైన విధానం అవాలంబిస్తుందని పేర్కొన్నారు. షిట్ అధికారులు సీఎం రేవంత్ రెడ్డి కను సైగల్లో నడుస్తుందని విమర్శించారు. ఎన్నికుట్రలను చేసినా కూడ భయపడేది లేదని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎవ్వరు కూడ భయపెట్టరలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని ఇప్పటికే రెండేళ్లు పూర్తి అయినా ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చలేని చేతగాని ప్రభుత్వమని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ళ నర్సింలు, శ్రీనివాస్ చారి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, మాజీ కౌన్సిలర్లు అనురాధ, పరిమళ రవీందర్, నాయకులు ఈర్షాద్, రాజన్ గౌడ్, సంతోష్ గౌడ్, ఇంతియాజ్ బాబా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పయనంలో ఐనాపూర్

## - గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిర్విరామంగా కృషి చేస్తున్న సర్పంచ్ రంజిత భాస్కర్ గౌడ్



**దోమ ఫిబ్రవరి 01 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పయనంలో ముందుకు తీసుకెళ్తున్న సర్పంచ్ రంజిత భాస్కర్ గౌడ్ గెలిచిన నేల రోజుల్లో 11 బోర్లు వేసి మోటార్లు బిగించి త్రాగు నీరు సమస్య తీర్చారు. అదేవిధంగా అయినపూర్ గ్రామములో అండర్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రజిత భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ మానస, వార్డు సభ్యులు. ఈ కార్యక్రమంలో పొట్ట వెంకట్, గార్లపల్లి భీమయ్య, ఏర్పుల మోహన్, ఖదీర్, ఎర్ర గోవిందమ్మ, ప్యాట పద్మమ్మ, సాయిలు , బోయిని అనురాధ, బుసాని వెంకటమ్మ మరియు గ్రామ పెద్దలు, జనార్ధన్ గౌడ్, మేకల యాదయ్య, శేషమ్మొళ్ల వెంకటయ్య, వెంకటేష్ గౌడ్ ఎర్ర రాములు, సిద్ది రాము లు, సైదుపల్లి భీమయ్య, మాజీ ఎంపిటీసి ఆంజనేయులు, అశోక్, బహుజన ఉద్యమకారుడు గార్లపల్లి మల్లన్న ,నర్సపొల్ల అంజిలయ్య, గుడ్ల రాములు, ఈడిగి రవి కువార్, బలరాం, పొట్టా వెంకట్, ఎండీ జంగీర్, సరగళ్ల సాయిలు, పొట్ట అంజిలయ్య, చాకలి అంజిలయ్య, రహీం, చాకలి గోపాల్, చాకలి వెంకట్, పొట్ట బసంతయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌కు వెళ్తుండగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అరెస్ట్





**పరిగి, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని చెంగుముల్ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. తెలంగాణ భవన్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో చెంగుముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయనను అదుపులోకి తీసుకుని అదే స్టేషన్‌కు తరలించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీట్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో రాజకీయంగా ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, ఈ పరిణామం చోటుచేసుకుంది. కేసీఆర్ విచారణ పూర్తయ్యేంత వరకు కొప్పుల మహేష్ రెడ్డిని విడుదల చేయ బోమని పోలీసులు స్పష్టం చేసినట్లు సమాచారం. అయితే, కొద్దిసేపటి తర్వాత పరిస్థితుల్లో మార్పు చోటుచేసుకోగా, మన్నెగుడ చెంగుముల్ పోలీసులు మహేష్‌రెడ్డిని విడుదల చేశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పోలీసుల చర్యలను ఖండించాయి. ఈ అరెస్టుతో పరిగి నియోజకవర్గంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొనగా, పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

## నా ఊపిరి ఉన్నంత వరకు బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటా.

**-దావత్ ఇచ్చి కాంగ్రెస్ కండువా కప్పి మోసం చేశారు.**

**-కుక్కింద గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు గౌరప్ప.**



**ధారూర్ ఫిబ్రవరి 01( ప్రజా జ్యోతి)** నా ఊపిరి ఉన్నంతవరకు బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని దావత్ ఉందని పిలిచి కాంగ్రెస్ కండువా కప్పి నన్ను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఇలాంటివి చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులపై విమర్శలు చేసిన కుక్కింద బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు గౌరప్ప. ఆదివారం నాడు మండల కేంద్రంలో మాట్లాడుతూ...గత రెండు రోజుల క్రితం కొంతమంది కాంగ్రెస్ నాయకులు నన్ను దావత్ ఉందని పిలిచి వాళ్ల స్వార్థం కోసం కావాలని కాంగ్రెస్ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఫోటోలను తీసి నన్ను రాజకీయంగా దెబ్బతీయాలనె ఉద్దేశంతో ఇలా చేశారని నేను నా ఊపిరి ఉన్నంతవరకు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని మరొక్కసారి ఇలా చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని గౌరప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే. వేణుగోపాల్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారం మొదలుపెట్టిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి



**కొడంగల్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం గుండ్లకుంటలో శివాలయంలో మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి నందారం ప్రశాంత్ గుప్తా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలు పెట్టారు. ప్రచారంలో భాగంగా వారి వెంట కోట్రికే లక్ష్మినారాయణ గుప్త కట్కం శివకుమార్ , మురహరి వశిష్ట, అచ్చుకట్ల శ్రీకాంత్ , సర్పంచ్ నాగయ్య తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు .

# 1 3వ వార్డులో రాజకీయ మలుపు

**- కుర్వ లత నామినేషన్ ఉపసంహరణ**

**- బీఆర్ఎస్ అభ్యర్థి సమీనా మీర్ తాహేర్ అలీకి మద్దతు**



**పరిగి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు సభ్యుని ఎన్నికల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. చెల్లుబాటు అయిన అభ్యర్థిగా ఉన్న కుర్వ లత తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. ఈ మేరకు ఆమె ఫిబ్రవరి 1న మధ్యాహ్నం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రాతపూర్వకంగా ఉపసంహరణ నోటీసును స్వయంగా అందజేశారు. రిటర్నింగ్ అధికారి నోటీసును స్వీకరించినట్లు ధృవీకరిం చారు .అనంతరం 13వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి సమీనా మీర్ తాహేర్ అలీకి కుర్వ లత తన మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అలాగే సీనియర్ నాయకులు మీర్ మహేమూద్ అలీతో ఆమె కుర్వ నరేందర్, ఇంద్రా తో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి సమీనా మీర్ తాహేర్ అలీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కుర్వ లత, సమీనా మీర్ తాహేర్ అలీ ప్రజల మన్ననలు పొందిన నాయకురాలిగా ప్రశంసించారు. కాలనీల సమస్యల పరిష్కారంలో ముందుండడమే కాకుండా, ఎవరు ఆపదలో ఉన్నా ఆదుకున్నారని తెలిపారు. అలాగే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేశారని తెలిపుతూ వారి తో కలిసి వార్డు అభివృద్ధి లో తోడ్పాటు అవుతానని అన్నారు. సమీనా మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ తనకు మద్దతు తెలిపిన కుర్వ లత కు అలాగే కుర్వ నరేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వారి సహాయ సహకారాలు తీసుకుంటూ ముందుకు వెళ్తానని, వార్డులో మౌలిక వసతులైన రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, పరిశుభ్రత పనులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. గతంలోనూ ప్రతి సమస్యకు స్పందించినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నామినేషన్ ఉపసంహరణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



**దౌల్తాబాద్ ఫిబ్రవరి, 01(ప్రజాజ్యోతి):** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండల పరిదిలోని అంత్వార్ గ్రామా శివారులో గల చెరువు కట్టపై ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై రాజ్ కుమార్ కథనం మేరకు.. ఆదివారం ఉదయం అంత్వార్ గ్రామా శివారులో గల చెరువు కట్టపై మహిళ మృతి చెందినట్లు తమకు సమాచారం అందిందన్నారు. తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించగా చెరువు తూము దగ్గర ఒక మహిళ మృతి చెంది ఉండడాన్ని గమనించినట్లు తెలిపారు మృతి చెందిన మహిళ వివరాల కొరకు గ్రామస్తుల ద్వార సమాచారం సేకరించగా ఆ మహిళ నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం వితలాపూర్ గ్రామానికి చెందిన ముసలి దేవమ్మ (37) గా తేలిందన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా మృతురాలి భర్త ముసలి శంకర్ మరియు గ్రామస్తులు అక్కడికి చేరుకుని దేవమ్మగా గుర్తించారన్నారు. దేవమ్మ తల్లి గారి గ్రామమైన నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం పల్లెర్ల గ్రామస్తులు సైతం అక్కడికి చేరుకొని మృతురాలు దేవమ్మనే అని తెలియజేశారన్నారు. ఈ క్రమంలో మృతురాలి గురించి పూర్తి వివరాలు సేకరించగా దేవమ్మకు మతిస్థిమితం లేనట్లు భర్తతో పాటు ఆమె తల్లిందండ్రుల తరపున వారు సైతం తెలిపారన్నారు. ఇంట్లో వారికి ఎలాంటి సమాచారం తెలుపకుండానే ఐదారు రోజులు ఇంట్లో నుండి వెళ్ళిపోయేదని వారు తెలిపినట్లు ఎస్సై తెలిపారు. ఈ క్రమంలోనే శనివారం మద్యాహ్నం భోజనం చేసిన అనంతరం ఎవ్వరికి చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్ళిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై తెలిపారు. కాని ఆదివారం ఉదయం అంత్వార్ గ్రామా శివారులో గల చెరువు కట్టపై మరణించి ఉడడంపలు అనుమానాలకు తావిస్తుం దని ఎస్సై పేర్కొన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి భర్త శంకర్ పిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలియజేశారన్నారు.



# ఖాబర్దార్ రేవంత్ రెడ్డి

**-కెసిఆర్ కు మద్దతుగా ధారూర్ లో గర్జించిన గులాబీ నేతలు.**

**- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి.సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి.**



**ధారూర్ ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి,మండల సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ....ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి,కేసీఆర్ ని విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందని రోజుకొకరు కార్తీక దీపం సీరియల్లో ఎలాగైతే పొడిగిస్తారో ఒక రోజు కెసిఆర్ కు ఒక రోజు కేటీఆర్ కు ఒకరోజు హరీష్‌రావుకు ఒకరోజు సంతోష్ కు నోటీసులు ఇస్తూ ప్రజల దృష్టి మళ్లించాలని ఉద్దేశంతో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయరాని అన్నారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళలకు ప్రతి నెల 2500 ఇస్తానని యావత్ తెలంగాణ మహిళలను మోసం చేశారని మండిపడ్డారు. కళ్యాణ లక్ష్మి చెక్కుతోపాటు తులం బంగారం ఎక్కడ అని రైతులకు రైతుబంధు ఇవ్వడం చేతకాలేదు కానీ నోటీసులు ఇవ్వడానికి చేతనైంది హామీలను నెరవేర్చలేక ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారని ప్రస్తుతం గ్రామాలలో పరిస్థితి ఎలా ఉందో అందరు చూస్తున్నారు అని ఇంకా మిగిలిన కాలం మీకు చేతనైతే ప్రజలకు మేలు చేయండి ఇచ్చిన హామీలను అమలుపరచి చూపించుకోండి అని అన్నారు. కెసిఆర్ మీద రాజకీయ కక్ష సాధింపు చేస్తే ఇకనుంచి మీ వెంబడి పడతాం మీకు తగిన బుద్ధి చెప్తామని నీకు దమ్ము ధైర్యం ఉంటే పోలీసులు లేకుండా గ్రామాలలోకి వెళ్లి చూడండి మీ పరిస్థితి ఎలా ఉందో తెలుస్తుందని ఎద్దేవ చేశారు. కెసిఆర్ కు ఓటు వేయకుండా రేవంత్ రెడ్డి మోసపూరిత మాటలను నమ్మి కాంగ్రెస్ కు ఓట్లు వేశామని గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. ఎప్పుడు మళ్లీ ఎలక్షన్లు వస్తాయో తిరిగి కెసిఆర్ ను తెచ్చుకోవాలో అని ప్రజలు ఆలోచిస్తున్నారని మనమందరం కూడా ఒకటే పోరాటం చేయాలి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు మనం నిరంతరం పోరాటం చేయవలసి అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో తిరిగితే మీ ఆరు గ్యారంటీలు ఎక్కడికి పోయాయని అడగాలని అన్నారు. నిరుద్యోగులకు రెండు లక్షలు ఉద్యోగాలు ఎక్కడ పోయాయని. రైతులకు రైతుబంధు ఎక్కడ పోయాయని యూరియా కూడా ఆన్లైన్ లో ఇచ్చే పరిస్థితి ఏర్పడిందని సన్న వడ్ల బోనస్ ఎందుకు ఇవ్వలేదని. కాంగ్రెస్ పథకాలు ఏమి ఉన్నాయి ప్రజలు అన్ని గమనిస్తున్నారని 4000 రూపాయల పెన్షన్ ఇచ్చేది ఎప్పుడు అధికారం కు వచ్చిన తెల్లారే ఇస్తా అంటివి కదా ఎటుపాయే నీ హామీలన్నీ కెసిఆర్ గారి ప్రభుత్వ హయాంలో పల్లెల్లో మిషన్ భగీరథ పథకం ద్వారా రోజుకు ఉదయం సాయంత్రం రెండు పూటల నీళ్లు వచ్చేవని ప్రస్తుతం ప్రజా పాలన పేరు చెబుతూ ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ఒక్క పూట కూడా సరిగా అందించడం లేదని అన్నారు. అతి త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని 420 హామీలు ఆరు గ్యారంటీ ల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.